# ఎస్సీ ఎస్టీ కేసు నమోదు.

## ఎస్ఐ నిరంజన్ రెడ్డి.

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని బి నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన వెంకటకృష్ణ అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన వెంకట రాముడు అనే వ్యక్తిని పేరూరు గ్రామంలో వరి కోత మిషన్ కు సంబంధించిన డబ్బులు వసూలు చేసుకోవడానికి వెళ్లాడన్నారు. ఆ సమయంలో వెంకటకృష్ణ అతనిపై దాడి చేసి కులం పేరుతో దూషించాడన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# టిడిపికి భారీ షాక్



**దొర్నిపాడు, ఏప్రిల్:30, శ్రీ ప్రస్థానం న్యూస్:-** దొర్నిపాడు మండల కేంద్రంలోని ఆటో యూనియన్ ప్రెసిడెంట్. బాల యాదవ్ గారి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిడిపిని వీడి మంగళ వారం నాడు వైయస్సార్సీపి లోకి చేరారు.. చేరిన వారు కుమార్. కిరణ్. బాలాజీ. నాగరాజు. అంకన్న. పీఎం మధు. ప్రతాప్. గురప్ప. పీఎం రవి. సారమేకల ఉసేని. సుబ్బరాయుడు. పీఎం మదన్. సరే మేకల బాలు. అమ్మడాల సుబ్బయ్య,లు టిడిపి నీ వీడి వైఎస్సార్ సీపీ లో చేరగా వీరందరికి కూడా రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి , వైఎస్సార్ సీపీ పార్టీ కండవా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల రెడ్డి,సింగల్ విండో చైర్మన్ భూమా చెంచి రెడ్డి, యాదవ సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ నాగేశ్వరరావు యాదవ్, వైసిపి నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు..

# ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవి

## .... కాటసాని రాంభూపాల్ రెడ్డి



**శ్రీ ప్రస్థానం-గడివేముల :- మే 1:-** పాణ్యం నిజ వర్గం గడివేముల మండల పరిధిలోని కుర్రపోలురు గ్రామంలో సోమవారం కాటసాని రాంభూపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.రానున్న ఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించేవని తెలిపారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. వైసీపీకి ఓటు వేస్తేనే అన్ని పథకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పొరపాటున తెలుగుదేశానికి ఓటు వేస్తే పథకాలన్నింటికీ ముగింపు పలికినట్లేనని చెప్పారు. రాజకీయ నాయకుడికి విలువలు, విశ్వసనీయత ఉండాలని తెలిపారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఎన్నో హామీలను ఇచ్చారన్న ఆయన ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. బాబుకు ఓటు వేసి రైతన్నలు, అక్కచెల్లెమ్మలు నష్టపోయారని పేర్కొన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏనాడైనా రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భూమా అఖిలప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించండి...

## నంద్యాల జిల్లా ఎంఆర్పీఎస్, ఎం ఎస్.పి.అధికార ప్రతి కె.పి.ఓబులేసు.

**దొర్నిపాడు, ఏప్రిల్:30, శ్రీ ప్రస్థానం న్యూస్:-** ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, నంద్యాల టిడిపి ఎంపీ. అభ్యర్థి బైరెడ్డి శబరి, లను సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నంద్యాల జిల్లా ఎంఆర్పీఎస్, ఎం ఎస్.పి.అధికార ప్రతి కె.పి.ఓబులేసు, అన్నారు.. మంగ్ల వారం నాడు మండల పరిధిలోని డబ్ల్యా. గోవిందిన్నె గ్రామం ఎస్సీ కాలనీ లో టీడీపీ అఖిలమ్మ కు బైరెడ్డి శభరమ్మ కు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు.. ఈ కార్య క్రమం లో దొర్మిపాడు మండలాద్యక్షులు ఎంఆర్పీఎస్, ఎంఎస్ పి.నాయకులు బాల లింగమయ్య,డబ్ల్యా.గోవిందిన్నే గ్రామ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, ఎం.. నాగరాజు, వై. సంజీవ రాయుడు, ఏ. ప్రహ్లాద, డి. వెంకట రమణ, కె .మహేష్ , సి. అశోక్, ఎస్. సునీల్, తదితరులు పాల్గొన్నారు..



# వైసిపి చేసిన అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు జగనన్న మళ్లీ ఆశీర్వదించాలి..!



-: సంక్షేమ పాలనను గెలిపించుకుందాం..!

-: అభివృద్ధి సంక్షేమం వైసిపికి రెండు కళ్ళు..!

చిన్న తుంబళం లో ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి..!

వైసిపి నాయకులు వై ప్రదీప్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,





**శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:** సంక్షేమం అభివృద్ధి వైకాపా ప్రభుత్వం తోనే సాధ్యమని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తనయుడు వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న తుంబలం గ్రామం లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలలో భాగంగా ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా లబ్ధి చేకూరిందా లేదా అని ప్రజలను అడిగి ఆయన తెలుసుకున్నారు. బాల నాగిరెడ్డి తనయుడు వై, ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. టిడిపి నాయకులు చెప్పే మోసపూరిత మాటలను నమ్మొద్దని తెలిపారు. పేద ప్రజలకు వైకాపా ప్రభుత్వంతోనే న్యాయం చేకూరుతుందన్నారు. అలాగే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరపున వైసీపీ నేతలు ఇంటిని ప్రచారంలో భాగంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో రవి చంద్రారెడ్డి, బాపురం హనుమంత్ రెడ్డి, గజేంద్ర రెడ్డి, ముక్కరన్న ,ఆర్లప్ప, మాజీ ఎంపిటిసి ఎల్లప్ప, డీలర్ మహదేవ్ , పులికనుమ సర్పంచ్ చిన్న మహదేవ్ ,కడబురి, వీరేష్, యోహాన్, ఎంపీటీసీ లక్ష్మన్న ,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే నాయకుడు నారా చంద్రబాబు





**హొలహర్వి మండలం ప్రస్థానం న్యూస్ ఏప్రిల్ 30:-** హోలహర్వి మండలంలోని బోల్లూరు, సిద్దాపురం గ్రామాల్లో మంగళవారం ఆలూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ సుధాకర్ ,యువ నాయకులు ప్రహ్లాద రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రజల బ్రతుకులు మార్చేస్తాయి డబ్బు ఆదా అవుతుంది. వారి సంపాదనకు ఇది తోడు అవుతుంది అని తెలుగు దేశం పార్టీ, బీజేపీ,జనసేన కూటమి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు మెగా డీఎస్సీ పై మొదటి సంతకం ,వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు,18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళలకు, నెలకి రూ.1500ఆర్టీసీ బస్సులో ప్రతి మహిళలకు ఉచిత ప్రయాణం,యువతకు 20లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు నెలకి 3000/ రూపాయలు నిరుద్యోగ భృతి,తల్లికి వందనం కింద, ఎంత మంది బిడ్డలు ఉన్నా, ఒకో బిడ్డకు 15,000/-రూపాయాలు , ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం,ప్రతి రైతుకు ఏడాదికి 20 000 /-వేల రూపాయలు పెట్టుబడి సాయం,వాలంటర్లకు గౌరవ వేతనం నెలకు 10 000/-వేలురూపాయలు ,ఉచిత ఇసుక, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు , భూహక్కు చట్టం రద్దు,ప్రతి ఇంటికి ఉచిత కుళాయి కనక్షన్ ఇచ్చి స్వచమైన నీరు ఇస్తామన్నారు, బీసీ రక్షణ చట్టం ,పూర్ టు రిచ్ ద్వారా ప్రతి పేద వాడిని సంపన్నులని చేయడం, చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200, మరమగ్గాలుంటే 500 యూనిట్ల ఉచిత విద్యుత్ కరెంటు చార్జీలుపెరగవు,బీసీలకు50 ఏళ్ళకే పెన్షన్ వస్తుంద అన్నారు.ప్రతి పేద వాడికి, రెండు సెంట్ల ఇళ్ళ స్థలం ప్రతి పేదవాడికి నాణ్యమైన మెటీరియల్ తో మంచి ఇళ్ల నిర్మాణం చేపడతాం అని తెలియజేశారు. పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు, అలాగే విదేశీ విద్య మళ్ళీ వస్తుంది పండుగ కానుకలు వస్తాయి అని ప్రజలకు తెలియజేస్తూ మే 13 న తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో కర్నూల్ ఎంపీ అభ్యర్థి నాగరాజు, అలాగే ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలియజేశారు ఈకార్యక్రమంలో హోలహర్వి నాగరాజు, శ్రీధర్ , మారుతి , బీరప్ప పూజారి మల్లప్ప లక్ష్మి కాంత, బాపురం హానుమంతప్ప,దుర్గప్ప, లక్ష్మి కాంత, లేపాక్షి, ప్రకాష్, గాదిలింగ, మల్లికార్జున, శ్రీకాంత్, తెలుగు దేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు , పాల్గొని ప్రచారం నిర్వహించడం జరిగింది.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తు కే ఓటు వెయ్యాలి..

## క్రిష్టి పాడు గ్రామ టిడిపి నాయకులు బి. వెంకట రామి రెడ్డి..



దొర్నిపాడు, ఏప్రిల్: 30, శ్రీ ప్రస్థానం న్యూస్:- గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తప్పని సరిగా సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని క్రిష్టి పాడు గ్రామ టిడిపి నాయకులు, బి.వెంకట రామి రెడ్డి,అన్నారు..మంగళ వారం నాడు మండల పరిధిలోని క్రిష్టి పాడు గ్రామంలో గడప గడపకు వెళ్ళి, బావి తరాల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని టిడిపి జాతీయ అద్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలపై ప్రజలకూ వివరిస్త ఎన్నికల ప్రచారం నిర్వహించారు... ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక పాలన సాగిస్తున్న వైసిపి పాలనను అంతం మొందించి.. సుపరిపాలన అందించే టిడిపి నీ గెలిపించుకుందాం..అని అన్నారు... ఆళ్లగడ్డ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ,ను నంద్యాల టిడిపి ఎం పి. అభ్యర్థి బైరెడ్డి శబరి లను సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.. ఈ కార్యక్రమంలో సి ఏ. నాగేశ్వర రెడ్డి,బి. వెంక టేశ్వర్ రెడ్డి,బి.శివ రామి రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, నీ మళ్ళీ సి.ఎం. గా గెలిపించుకుందాం...

## ఏపీ నీటిపారుదల శాఖ సలహదారు గంగుల ప్రభాకర్ రెడ్డి..





దొర్నిపాడు ఏప్రిల్ 30 శ్రీ ప్రస్థానం న్యూస్ :- గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి,ని మన రాష్ట్రానికి మళ్ళి ముఖ్యమంత్రినీ చేసుకొనేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించు కోవాలని ఏపీ నీటిపారుదల శాఖ సలహదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, మంగళ వారం నాడు మండల కెంద్రమైన దొర్నిపాడు లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. పలు కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్ళి గత ఐదేళ్లలో జరిగిన సంక్షేమం అభివృద్ధి నీ గూర్చి కర పత్రాల ద్వారా ప్రజలకు అర్థం అయ్యేలా చదివి వివరించారు... వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు.. ఆళ్లగడ్డ సంక్షేమ సారధి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల విజేందర్ రెడ్డి, నంద్యాల వైసిపి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి,లను వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు... ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గోపవరం అమర్నాథరెడ్డి, జెడ్పిటిసి సభ్యులు శకుంతల రెడ్డి, యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ భక్తుల నాగేశ్వరరావు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ భూమా చెంచిరెడ్డి, వైఎస్సార్ సీపీ వైఎస్ ప్రసిడెంట్ కాకర్ల మోహన్ నాయుడు,సర్పంచ్లు మంటి దేవమని,పి. మాధవి లత, స్వాతి ,ఉపసర్పంచ్, ఎం.మహేష్, మండల వైసిపి నాయకులు కే. మనోహర్ రెడ్డి ,బి లక్ష్మీకాంతం రెడ్డి, శ్రీపతి ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి,పి. లక్కు చంద్ర శేఖర్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి,పి.శివ శంకర్ రెడ్డి,పి. ప్రసాద్ రెడ్డి,ఎం.ఉసేనయ్య, గొలుసుల శ్రీరామ్, శాంతయ్య,బి. చిన్న మద్దిలేటి, పల్లె ఈబుది రెడ్డి, రాముడు, రామ్ ప్రసాద్, విజయ్, దాసు, చిన్నా, ప్రతాప్, వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# రిజర్వేషన్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం : హర్దీప్ సింగ్ పూరి




రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టించేలా దుష్ప్రచారం సాగిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత హర్దీప్ సింగ్ పూరి ఆరోపించారు. తాము రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకుంటున్నామని తమలో ఏ ఒక్కరూ చెప్పలేదని అన్నారు. రాజ్యాంగ మార్పులకు సంబంధించిన అంశంలో తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు.రిజర్వేషన్లు, రాజ్యాంగ సవరణపై విపక్షం తప్పుడు విషయాలను ప్రచారంలో పెడుతున్నాయని దీనికి వారు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని కేంద్ర మంత్రి హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటివరకూ కేవలం రెండు దశల పోలింగ్ మాత్రమే ముగిసిందని, ఇంకా ఐదు దశల పోలింగ్ మిగిలిఉందని ఈ ఎన్నికల్లో తాము 400 స్థానాలు గెలుచుకుంటామని హర్దీప్ సింగ్ పూరి ధీమా వ్యక్తం చేశారు.వారసత్వ పన్ను తీసుకువస్తామని కాంగ్రెస్ ప్రొఫెసర్లలో ఒకరైన శ్యాం పిట్రోడా చెబుతున్నారని, అయితే ఆయన వారసత్వ పన్ను చెల్లించాల్సిన సమయంలో మాత్రం వారు కప్పిపుచ్చుకుంటారని ఎద్దేవా చేశారు.

# ఆయనకు మేజర్ శస్త్రచికిత్స జరిగింది..

## రాఘవ్ చద్దా అదృశ్యంపై ఢిల్లీ మంత్రి క్లారిటీ

ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా గత కొంతకాలంగా భారత్‌లో కనిపించడం లేదు. ముఖ్యంగా ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత కూడా ఆయన ప్రత్యక్షం కాలేదు. దీంతో యంగ్ లీడర్ అదృశ్యంపై మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపించాయి. కేసుల భయంతో ఆయన విదేశాలకు పారిపోయారంటూ పుకార్లు వ్యాపించాయి. అయితే, ఆ పుకార్లకు ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తాజాగా పులుస్టాప్ పెట్టారు. కంటి శస్త్రచికిత్స కోసం రాఘవ్ చద్దా యూకే వెళ్లినట్లు వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం మీడియాతో సౌరభ్ భరద్వాజ్ మాట్లాడారు. 'రాఘవ్ గత కొంతకాలంగా కంటి సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. చికిత్స కోసం యూకే వెళ్లారు. అక్కడ ఆయనకు మేజర్ కంటి శస్త్ర చికిత్స జరిగింది. ఇది చాలా తీవ్రమైనది. సకాలంలో చికిత్స అందించకపోతే అంధత్వం వచ్చే ప్రమాదం ఉంది. అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. కోలుకున్న వెంటనే తిరిగి భారత్ వచ్చి పార్టీ ప్రచారంలో పాల్గొంటారు' అని భరద్వాజ్ తెలిపారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757